ఔషధ మొక్కల పెంపకంపై శిక్షణ

ప్రజాశక్తి-నల్లజర్ల

హైదరాబాద్ బోడుప్పల్‌లోని కేంద్రీయ ఔషధ సుగంధ మొక్కల సంస్థ ఆవరణలో ఈనెల 21 నుంచి 23వరకూ ఔషధ మొక్కలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఛీఫ్ సైంటిస్ట్ కిరణ్‌బాబు తెలిపారు. మార్కెట్‌లో గిరాకీ ఉన్న నిమ్మగడ్డి, పామ రోసా, అశ్వగంధ వంటి ఔషధ, సుగంధ పంటల సాగు, ప్రాసెసింగ్, నాణ్యత, మార్కెటింగ్ అవకాశాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు స్వయంగా శిక్షణకు హాజరుకావాలన్నారు. ఎటువంటి వసతి సదుపాయాలు ఉండబోవని చెప్పారు. ఫీజు రూ.3 వేలు ఉంటుందన్నారు. ఈనెల 16లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. వివరాలకు, 9418097221,9493408227 నెంబర్లను లేదా https://www.cimap.res.in/pages/training.aspవెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు

మునికూడలిలో ఇసుక దొంగలు

అనుమతులు లేకుండానే తరలింపు

రూ.కోట్ల విలువైన ఇసుక దోపిడీ

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండలం మునికూడలి ఇసుక దొంగలు పడ్డారు. ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా ర్యాంపులు నిర్వహిస్తున్నారు. రాత్రిపగలు తేడా లేకుండా రూ.కోట్లాది విలువైన ఇసుకను తరలించేస్తున్నారు. ఇదంతా కళ్లముందే జరుగుతున్నా పట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారుల వైఖరిపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక తవ్వి, రవాణా చేయడానికి ప్రతిమా ఇన్‌ఫ్రాస్ట్రకర్చర్ అనే ప్రయివేటు సంస్థ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ప్రభుత్వ అదేశాల మేరకు అనుమతులన్న ర్యాంపుల నుంచి సంస్థ ఇసుకను సేకరించి సరఫరా చేస్తుంది. కాని సీతానగరం మండలంలో ఎలాంటి అనుమతులు లేకపోయిన ప్రయివేటు వ్యక్తులు అనధికార ర్యాంపులను నిర్వహిస్తూ ఇసుకను తవ్వేసుకుంటున్నారు. మునికూడలి, కాటవరం, బొబ్బిల్లంక ర్యాంపులకు ఇప్పటి వరకూ ఎన్‌జిటి నుంచి సంబంధిత సంస్థకు ఎలాంటి అనుమతులు రాలేదు. జనవరి 25న జరిగిన రాష్ట్ర స్థాయి మినిట్ సమావేశంలోనూ సీతానగరం మండలానికి సంబంధించి ఏ ర్యాంపునకూ అనుమతుల ప్రస్తావనే లేదు.

కాని మునికూడలి ఇసుక ర్యాంపు నుంచి మూడు నెలలుగా భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. ప్రతి రోజూ వందల లారీల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. సంబంధిత అధికారులకు పట్టించుకున్న దాఖలాలు లేవు. అటు ప్రభుత్వం కాని, ప్రభుత్వం నుంచి లీజుకు తీసుకున్న సదరు గుత్తేదారు సంస్థ సైతం దీనిపై నోరు మెదపటంలేదు. ప్రక్కిలంక ర్యాంపునకూ పర్యావరణ అనుమతులు ఇంకా రాలేదు. రెండున్నర నెలలు నుంచి ఇక్కడ నుంచీ లక్షల టన్నుల ఇసుక తరలిపోతుంది. అటు భూగర్భ మరియు గనులశాఖ అధికారులుగాని, ఇటు రెవెన్యూ, ఇరిగేషన్, రవాణా, ఎస్ఇబి, టాస్క్‌ఫోర్స్, గ్రౌండ్ వాటర్ అధికారులు గానీ ఈ అక్రమ తవ్వకాలపై కనీసం నోరు కూడా మెదపట్లేదు. నెలకు రూ.20 కోట్ల నుంచి రూ.25 కోట్ల విలువచేసే ఇసుక తరలిపోయినట్టు సమచారం.

ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇప్పటికే లక్షల టన్నుల ఇసుకను దోచుకుపోయారు. రైతుల పట్టాభూములు, ప్రభుత్వానికి సంబంధించిన భూమి అనే తేడా లేకుండా ప్రభుత్వానికి సీనరేజీ పన్ను కట్టకుండా ఇసుకను తవ్వేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ అక్రమ ఇసుక దందాపై ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు పలుమార్లు అందోళనలు నిర్వహించినా చర్యలు శూన్యం.

ప్రశ్నిస్తే బెదిరింపులు,దాడులు

ఇసుక అక్రమ తవ్వకాలను ప్రశ్నించినవారిపై మాఫియా దాడులకు సైతం దిగుతోంది. దళిత యువకుని శిరోముండనం ఈ కోవలో జరినదే. వార్తా సేకరణకు వెళ్తున్న విలేకరులను సైతం అక్రమార్కులు బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, విచారణ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్న ప్రాంతాల్లో సర్వే చేసి, ఎంత మేరకు నష్టం వాటిల్లిందో చట్టప్రకారం ప్రభుత్వానికి పన్ను రూపంలో చెల్లించాల్సిన ధనాన్ని రికవరీ చేయాలని కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్న భారీ యంత్రాలు, రవాణా చేస్తున్న లారీలను సీజ్ చేయాలని కోరుతున్నారు.

అనుమతులు లేవు

సీతానగరం మండలంలో ఏ ఇసుక ర్యాంపునకు పర్యావరణ అనుమతులు లేవు. కొత్తగా అనుమతులు రావాల్సి ఉంది. ఓపెన్ ఇసుక రీచ్‌లకూ అనుమతులు లేవు.

-ఎడి, జిల్లా భూగర్భ, గనులశాఖ

అక్రమంగా నిర్వహిస్తున్న ఇసుక తవ్వకాలు

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

మునికూడలిలో ఇసుక అక్రమార్కులపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇది ఓపెన్ ఇసుక రీచ్‌ల జాబితాలో కూడా లేదు. మైనింగ్ ప్లాన్‌లో మునికూడలి ఇసుక ర్యాంపు గురించి పేర్కొనలేదు. సీతానగరం మండలంలో ఓపెన్ రీచ్‌ల కోసం మైనింగ్ శాఖ జియో కోఆర్డినేట్‌లను పేర్కొనలేదు. సీతానగరం మండలంలో ఏ ఇసుక ర్యాంపునకూ పర్యావరణ అనుమతి లేదు. భారీ యంత్రాలను ఉపయోగించి గోదావరి నదిలో 20 అడుగుల లోతు వరకూ ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. పోలీసు శాఖ, మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖలకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.

- బొడ్డు వెంకటరమణ చౌదరి, టిడిపి నాయకులు

ప్రశ్నించినందుకే శిరోముండనం

అక్రమ ఇసుక రవాణాపై ప్రశ్నించినందుకు ఇండుగమెల్లి వరప్రసాద్ అనే యువకుడికి పోలీస్ స్టేషన్లో శిరోముండనం చేశారు. రైతులపై అక్రమ కేసులు పెట్టారు. ఇసుక అక్రమ తవ్వకాలపై పంచాయతీ అధికారుల నుంచి ప్రధాన మంత్రి కార్యాలయం వరకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. పోలీసులు, మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తప్పుడు నివేదికలతో ఈ ఫిర్యాదులను మూసివేశారు. సిబిఐ లేదా ఈడితో విచారణ జరిపించి, శిక్షించాలి.

- చిడిపి నకులసురేష్, న్యాయవాది.

మోడీ విధానాలను తిప్పి కొట్టేందుకే సమ్మె

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పదేళ్లుగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈ నెల 16న 11 కేంద్ర కార్మిక సంఘాలు, 500 రైతు సంఘాలతో ఏర్పడిన సంయుక్త కిసాన్ మోర్చా, మధ్యతరగతి ఉద్యోగ సంఘాలు సెక్టోరియల్ సమ్మె, పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బందిలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం రాజమహేంద్రవరం, గణేష్ చౌక్ వద్ద గల రైతు బజార్, ఆజాద్‌చౌక్, గాంధీ బొమ్మ సెంటర్ల వద్ద సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, టిఎన్‌టియుసి సంఘాల ఆధ్వర్యంలో కరపత్రా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, ఎఐటియుసి జిల్లా కన్వీనర్ కె.రాంబాబు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు కె.జోజి, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వై.ధర్మరాజు మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు దోచిపెట్టారన్నారు. కార్మికులు, ప్రజలు, ఉద్యోగులు, రైతులు పట్ల తీవ్ర నిరంకుసత్వంగా వ్యవహరించారన్నారు. రైతులకు కనీసం మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చిన మోడీ అధికారంలోకి వచ్చాక రైతు చట్టాల పేరుతో భూములు మొత్తం కార్పొరేట్లకు దోచి పెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానని మాటతప్పారన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరించిన విధానాలు పారిశ్రామిక ఫలితంగా లక్షల కంపెనీలు మూతపడి కోట్లాది మంది కార్మికుల రోడ్ల పాలయ్యారని విమర్శించారు. కనీస వేతనాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం, కార్మిక చట్టాల అమలు చేసి కార్మికులు వెన్నుదన్నుగా ఉండాల్సిన ప్రభుత్వం ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ పేరుతో నాలుగేళ్ల ఉద్యోగం, 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చి యాజమాన్యాలకు కార్మికులను బానిసలుగా చేసిందన్నారు. దేశంలో 80 శాతంగా ఉన్న పేదలపై పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకులు, కరెంటు ఛార్జీల పేర భారాలు మోపిందన్నారు. జిఎస్‌టి, నోట్లు రద్దు చర్యలతో దేశ ప్రజలు మరింత పేదరికంలో కూరుకుపోయారన్నారు. మతోన్మాదంతో అల్లర్లు సృష్టిస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బందులో ప్రతి పౌరుడు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దేశంలో వ్యవసాయ రంగం కూనరిల్లుతోందన్నారు. పారిశ్రామిక రంగం రోజురోజుకీ దిగదారుతుందన్నారు. రవాణారంగ, నిర్మాణ రంగం కుదేలయ్యాయన్నారు. ప్రతి 100 కిలోమీటర్లకు 28 యూటర్న్‌లను ఏర్పాటు చేసి ప్రమాదాలకు కారణమవుతున్నారు. దేశంలో అతిపెద్ద ప్రమాదమైన జబ్బార్ ట్రావెల్స్ ఘటనలో కారణాలను విశ్లేషిస్తూ ఐపిఎస్ అధికారి ఇచ్చిన నివేదికలో తీసుకోవాల్సిన చర్యలు ఇప్పటివరకు తీసుకోకుంటే ప్రమాదాల నివారణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రవాణా కార్మికులకు తక్షణం సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్, నాయకులు వి.రాంబాబు, అప్పల నరసయ్య, వెంకటేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు సప్పా రమణ, నల్ల రామారావు తదితరులు పాల్గొన్నారు

నిరసనలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు

జిల్లాలో 1,569 పోలింగ్ కేంద్రాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

జిల్లా వ్యాప్తంగా 1,569 పోలింగ్ కేంద్రాలను గుర్తించామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడారు. జిల్లాలో జనవరి 22 తదుపరి చేపట్టిన ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపు తదితర అంశాలపై వివరాలను ఇప్పటికే తెలియజేశామన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలు మేరకు పోలింగ్ కేంద్రాల విషయంలో సహేతుకమైన ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందులో భాగంగా రాజకీయ పార్టీల అభిప్రాయం తీసుకుంటామన్నారు. ముఖ్యంగా మూడు అంశాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల మార్పు, పేర్లు మార్పు, 1,500 పైబడి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎ, బిలుగా విభజన చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కోసం సంభందిత నియోజక వర్గ ఈఆర్‌ఒలకు ప్రతిపాదనలు ఇవ్వొచ్చన్నారు. ఆయా రాజకీయ పార్టీల ద్వారా వచ్చే ప్రతిపాదనలు, జిల్లా, నియోజక వర్గ ఎన్నికల అధికార యంత్రాంగం ప్రతిపాదన చేసిన వాటినీ రాజకీయ పార్టీల అభిప్రాయం తీసుకోవటం ద్వారా ప్రతిపాదన పంపుతామని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ జి.నరసింహులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్.రమేష్, బి.రామచంద్రరావు, ఎన్.సుబ్రహ్మణ్యం, ఎస్ఎస్.మూర్తి, సి.శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎన్నికల సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

విగ్రహావిష్కరణలో పాల్గొన్న మంత్రి వేణు, ఎంఎల్ఎ రాజా తదితరులు

మాజీ మంత్రి జక్కంపూడి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం గ్రామంలోని పోలీస్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసి మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహాన్ని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ బుధవారం ఆవిష్కరించారు. మంత్రిగా జక్కంపూడి అందించన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు, వైసిపి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరు శ్రీనివాస్, జక్కంపూడి అభిమానులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - గోపాలపురం

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని గోపాలపురం తాలూకా యూనిట్ జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం గోపాలపురం తాలూకా యూనిట్ తాళ్లపూడి, దేవరపల్లి, గోపాలపురం మండలాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావాల్సిన డిఎ ఎరియర్స్, పిఆర్‌సి బకాయిఉలు, బీమా బకాయిలు, సంపాదిత సెలవుల బకాయిలను విడుదల చేయాలన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయాలన్నారు. జెఎసి పిలుపు మేరకు దశల వారీ ఆందోళన చేపట్టామన్నారు 27వ వరకూ వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి ఛైర్మన్ జోడాల వెంకట్, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు జి.వెంకటేశ్వరరావు, ఎ.జాన్‌బాబు, శ్రీను, దోసయ్య, నాగేశ్వర రావు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి జనసేన ఆర్థిక సాయం

ప్రజాశక్తి - గోపాలపురం

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఆయన సిద్ధంతాలను లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని గుడ్డిగూడెం గ్రామంలో ఇటీవల జనసేన పార్టీ ఫ్లెక్సి పెట్టే క్రమంలో బొడపాటి రాజు కాలు గునపం దిగి తీవ్ర గాయాలయ్యాయి దీంతో అతనిని పరామర్శించారు. గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ దొడ్డిగర్ల సువర్ణరాజు చేతులు మీదుగా గ్రామ అధ్యక్షులు నరేంద్ర ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి జనసేన పార్టీ తరపున ఆయనకి 5000 నగదు, 5000 విలువ గల నిత్యవసరస్తులు అందజేశారు. అనంతరం సువర్ణరాజు మాట్లాడుతూ కష్టాల్లో వున్నవారిని ఆదుకోవడం జనసేన పార్టీ యొక్క ప్రధాన సిద్దాంతం అని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాలతో పాటు ఆపదలో ఉన్నవారికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముఖ్యంగా కౌలు రైతులు విషయంలోనూ ప్రకతి వైపరీత్యాలు సంభావించినటువంటు సమయంలో ఎంతో మందిని ఆదుకోవడం జరిగిందని అన్నారు. అలాగే ప్రతి ఒక్క జనసైనికుడు జనసేన పార్టీ సిద్ధంతాలను లక్ష్యాలను ఈ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పోసిన గణపతి, హుకుంపేట గ్రామ అధ్యక్షులు జి.ఫణీంద్ర, చిట్యాల పార్టీ సీనియర్ నాయకులు కృష్ణబాబు, వీర కృష్ణ, పార్టీ నాయకులు రాజేష్, సీతారాం, మణికంఠ, సర్వారాయుడు, శ్రీను, పోసేశ్వరరావు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న జనసేన నాయకులు సువర్ణరాజు

కుష్టుపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - గోపాలపురం

కుష్టు వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కుష్టు రహిత సమాజం కోసం కృషి చేయాలని డాక్టర్లు జి.గాయత్రి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.రూతమ్మ అన్నారు. మండలంలోని దొండపూడి శివారు సాగిపాడు లెప్రసీ కాలనీలో హుకుంపేట పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది కుష్టు వ్యాధి నివారణ వారోత్సవాలు ముగింపు సభను నిర్వహించారు. సందర్భంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్త ఎ.త్రిమూర్తులు మనవడు పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు, భోజనాలు అందించారు. కొవ్వూరుకు చెందిన దాతలు వరలక్ష్మి, నాగమణి, కిషోర్ ఆర్థిక సాయంతో 20 మందికి నిత్యావసర వస్తువులను అందించారు. అనంతరం డాక్టర్ గాయత్రి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రూతమ్మ మాట్లాడారు. ఇంటింటికీ సందర్శించి కుష్టు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

సంజీవయ్యకు నివాళులర్పిస్తున్న కలెక్టర్ మాధవీలత, అధికారులు

మాజీ సిఎం సంజీవయ్యకు నివాళి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తదితరులు ఘనంగా నివాళులర్పించారు. సంజీవయ్య 103వ జయంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో నిర్వహించారు. సంజీవయ్య చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య అందించిన సేవలు సదా ఆచరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ జి.నరసింహులు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం.సందీప్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కెఎస్.జ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సిసి టివి ఇన్‌స్టాలేషన్‌లో శిక్షణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ ఆల్కట్ గార్డెన్స్ వద్దనున్న యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిరుద్యోగ గ్రామీణ యువకులకు సిసి టివి కెమెరా ఇన్‌స్టాలేషన్‌లో ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు డైరెక్టర్ తాడి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలంలో వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. వివరాలకు 7780599939, 0883-2420242,2428807 నెంబర్లను సంప్రదించాలన్నారు.

'మత్తు' నుంచి యువతను రక్షించుకుందాం

ప్రజాశక్తి - చాగల్లు

మత్తు పదార్థాల బారిన పడకుండా, వాటికి బానిసవ్వకుండా యువతను కాపాడుకుందామని జమాతే ఇస్లామీ హింద్ చాగల్లు శాఖ కన్వీనర్ తన్వీర్ అన్నారు. బుధవారం ఈ మేరకు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి జీవితాలను, భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు జమాతే ఇస్లామీ హింద్ ఈనెల 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్ జానీ, అబ్జర్ జానీ, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఇప్పటికిప్పుడు చట్టం చేయడానికి మీరేమైనా అదానీ..అంబానీలాంటి కార్పొరేట్లు అనుకుంటున్నారా..?

రివర్స్ బటన్ నొక్కడానికి ప్రజలు సిద్ధం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, నిడదవోలు ఎంఎల్ఎ గెడ్డం శ్రీనివాస్ నాయుడును ఇంటికి పంపేందుకుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ అన్నారు. రామకృష్ణ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఉండ్రాజ వరంలో నిర్వహించిన ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఎ టిడిపిని, మాజీ ఎంఎల్ఎ శేషారావును విమర్శించడం హాస్యాస్పదమన్నారు. సంక్షేమం అమలు చేయడం వల్ల అభివృద్ధిని నిలిపి వేశామనడం ప్రభుత్వం డొల్లతనాన్ని నిరూపిస్తుందన్నారు. ఆశాలు, అంగన్‌వాడీలు ఎన్నికల సమయంలో గుర్తుకొచ్చారా అంటూ నిలదీశారు. కరోనా సమయంలో స్థానిక ఎంఎల్ఎ ఎవరికీ కనిపించలేదని, అటువంటి వ్యక్తి శేషారావును కరోనా సమయంలో సేవ చేయలేదనడం శోచనీయమన్నారు. సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే సమయంలో సంక్షేమం, అభివద్ధి మీకు గుర్తుకొచ్చాయా అంటూ ఎంఎల్ఎను నిలదీశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు రాచమళ్ళ శ్రీనివాస్ మాట్లాడారు. మరో రెండు నెలల్లో ఎంఎల్ఎ నియోజకవర్గానికి అతిథిగా మాత్రమే రావాల్సి ఉంటుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ముళ్లపూడి పాండురంగ, చిలుకూరి శ్రీనివాస్, పెండ్యాల గోవిందరావు, ముదునూరి రవీంద్ర రాజు, వీరమళ్ల కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

మండల సమావేశంలో సమస్యల ఏకరువు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో పలు సమస్యలపై సభ్యులు మండల పరిషత్ సమావేశంలో ఏకరువు పెట్టారు. బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి కె.సీతారాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు పలు శాఖల అభివృద్ధి పనులను వివరించారు. కానూరు సర్పంచ్ భావన మధు మాట్లాడుతూ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాస్థలం మెరక పనులను చేపట్టాలన్నారు. ఎస్‌సి ఏరియాలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఖండవల్లి ఎంపిటిసి సభ్యులు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లంకమాలపల్లి గ్రామం మధ్య నుంచి వెళ్తున్న పంట కాలువ పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. ఎంపిటిసి సభ్యులు రాపాక ప్రమీల మాట్లాడుతూ నిడదవోలు డిపో బస్సులు సమయానుకూలంగా రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య పరిష్కరించాలన్నారు ఉద్యానవన పంటలు ఈ-క్రాప్ నమోదు ప్రతి ఒక్క రైతు విధిగా చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.ఉమామహేశ్వరి, సూపరింటెండెంట్ సింగంశెట్టి రమేష్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సీతారాంప్రసాద్

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం కామనగరువు పంచాయతీ పరిధిలోని ఆమనీ ఆటో మొబైల్స్ గొడౌన్ సమీపంలో జాతీయ రహదారి పక్కన మురుగు కాలువలో ఎగుర్తు తెలియని మగ మతదేహాన్ని స్థానికులు బుధవారం గుర్తించారు. సమాచారం అందుకున్న అమలాపురం తాలూకా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుని వయస్సు 40 నుంచి 50 ఏళ్ల మధ్యలో ఉంటుందన్నారు. కేసు నమోదు చేశామని తెలిపారు. మృతుని వివరాలు తెలిస్తే 9440796562, 9440796525 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఉప్పలగుప్తంలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తంలో బుధవారం తెల్లవారు జామున జరిగిన అగ్ని ప్రమాదంలో కోలా సత్యవతికి చెందిన ఇల్లు దగ్ధమైంది. సత్యవతి ఇంటిలోని ఒక గదిలో ఇద్దరు పిల్లలతో నివసిస్తూ భోజనం హోటల్ నిర్వహిస్తుంది. తెల్లవారుజామున వంటగ్యాస్ లీకై అగ్ని ప్రమాదం సంభవించింది.సుమారు రూ.లక్ష ఆస్తినష్టం సంభవించింది. సమాచారం అందుకున్న ముమ్మిడివరం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది మంటలను ఆర్పారు.

సామాజిక సేవ చేసేవారికి గుర్తింపు

ప్రజాశక్తి -దేవరపల్లి

సమాజం పట్ల సామాజిక బాధ్యత కలిగి సేవ చేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని హోప్ థిలాజికల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ గ్రహీత గుదే శ్యామల దేవి అన్నారు. కృష్ణంపాలెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ట్రస్టు వృద్ధాశ్రమం నిర్వహకురాలు శ్యామలాదేవి సేవలను గుర్తించి హోప్ థీలాజికల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమెకు డాక్టరేట్‌ను అందించారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభిస్తున్న రవీంద్రనాథ్

భాష్యంలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి భాష్యం స్కూల్లో ఇంటర్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో బుధవారం ప్రారంభమైంది. నల్లజర్ల, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, దేవరపల్లిలో భాష్యం ప్రాథమిక తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాప్ మాజీ డైరెక్టర్, రామన్నపాలెం హైస్కూల్ హెచ్ఎం పేరం రవీంద్రనాథ్ మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భాష్యం జోనల్ ఇన్‌ఛార్జి జిఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ శారీరక మానసిక ధృఢత్వానికి, పోటీతత్వాన్ని అలవర్చుకోవడానికి, ఏకగ్రత పెంచుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. పరుగు పోటీలు, త్రో బాల్, లాంగ్ జంప్ వంటి 12 విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.పేరయ్య నాయుడు, షేక్ షబ్నా, శ్రీలక్ష్మీరాధికరాణి, జబీనా, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

విద్యార్థి గగన్ మృతి బాధాకరం

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడికి చెందిన ఆరోతరగతి విద్యార్థి కొట్రా సందేశ్‌గగన్ మరణం చాలా బాధాకరమని వైసిపి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. విద్యార్థి మృతి విషయం తెలుసుకున్న ఆయన బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, జిల్లా నాయకులు గూడా విజయరాజు, వైసిపి నాయకులు ఉన్నారు.

రాధాకృష్ణ విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-కడియం

కడియం మేకలదిబ్బ సెంటర్‌లో ప్రజా విరాళాలతో నూతనంగా నిర్మించిన ఆలయంలో రాధాకృష్ణ విగ్రహప్రతిష్టాపన బుధవారం ఘనంగా జరిగింది. అనంతరం అన్నదానం నిర్వహించారు. రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చియ్యచౌదరి, ఎంపిపి వెలుగుబంటి వెంకటసత్యప్రసాద్, జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కో-ఆర్డినేటర్ కందుల దుర్గేష్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ గిరిజాల రామతులసి, నాయకులు వెలుగుబంటి రఘురామ్, ముద్రగడ జమ్మి, గట్టి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

విగ్రహప్రతిష్టాపన పనులు ప్రారంభించిన మంత్రి వనిత

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం యర్నగూడెం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం విగ్రహ ప్రతిష్టాపన పనులను హోం మంత్రి తానేటి వనిత ప్రారంభించారు. యర్నగూడెంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజల ఆశలతో ఆటలొద్దు

వైసిపి హౌసింగ్ స్కీమ్ పెద్ద స్కామ్
మీడియా సమావేశంలో ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వైసిపి ప్రభుత్వం ప్రజల ఆశలతో ఆటలాడుతోందని, ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామని నమ్మించి మోసం చేస్తోందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ విమర్శించారు. ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో టిడిపి, జనసేన పార్టీల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. వైసిపి హౌసింగ్ స్కీమ్ ఒక పెద్ద స్కామ్ అన్నారు. వెలుగుబంద గ్రామంలో 13,069 ప్లాట్స్ వేశారని దానిలో 3 వేల మంది ఫౌండేషన్ వేయగా, రూఫ్ లెవెల్‌కు వెళ్లిన వారు 1200 మంది మాత్రమేనన్నారు. 4 వేల మంది నిర్మాణాలు ప్రారంభించగా 80 మంది మాత్రమే అతి కష్టం మీద పూర్తి చేసుకున్నారని వివరించారు. వారికి రూ.1.80లక్షలు ఇస్తే ఈ దశకు వచ్చాయన్నారు. అయినా నగరానికి సుమారు 20 కిలో మీటర్ల దూరంలో నివాసయోగ్యం కాని ప్రాంతంలో స్థలాలు

ఇస్తే పేదలు ఇళ్లు ఎలా నిర్మించుకుంటారని ప్రశ్నించారు. ఆ ప్రాంతంలోకి నిర్మాణ సామాగ్రి తరలించేందుకు, నీటి సదుపాయం లేవన్నారు. ఈమేరకు సంబంధిత శాఖ అధికారులు కూడా నివేదిక ఇచ్చారన్నారు. ప్రభుత్వం రూ.1.80లక్షలు ఇస్తే మిగిలిన మొత్తం లబ్ధిదారులు పెట్టుకోవాల్సి వస్తోందన్నారు. అంత మొత్తం పెట్టుకోలేక చాలా మంది ఇళ్లను నిర్మించుకోలేవకపోతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన అంగీకార పత్రం నాలుక గీచుకోవడానికి కూడా పనికి రావడం లేదన్నారు. బూరుగుపూడి నియోజకవర్గంలోని ఆవ భూమిని ఎంపీ మార్గాని భరత్‌రామ్ తక్కువ రేటు ఉన్న భూములను ఎక్కువ రేటుకి కొనుగోలు చేయించి వ్యాపారం చేసుకున్నారని ఆరోపించారు. ఆ విషయాన్ని అక్కడి ప్రజలే చెబుతున్నారన్నారు. ఆ భూముల విషయంలో ఎంపీ తీవ్ర అవినీతికి పాల్పడ్డారన్నారు. ఆ స్థలం నివాసానికి పని రాదని కొంతమంది గతంలో కోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం కోర్టులను సైతం తప్పుదోవ పట్టించి వారికి అనుకూలంగా తీర్పు తెచ్చుకున్నారని తెలిపారు. నివాస యోగ్యం కాని ఆ స్థలాన్ని ఇస్తే జనాలు కొట్టి ఛీ కొడతారన్న విషయం వారిక్కుడా తెలుసని, అందుకే అక్కడ పట్టాలు ఇచ్చేందుకు వెనుకడుగు వేస్తున్నారన్నారు. నిరుద్యోగులకు కంటి తుడుపు చర్యలుగా డిఎస్‌సి ప్రకటించి చేతులు దులుపుకుందన్నారు. పేదలకు న్యాయం చేయాలని టిడిపి, జనసేన ధ్వర్యంలో గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టి, కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు బుడ్డిగ రాధా, మజ్జి రాంబాబు, వై.శ్రీను, డి.పార్వతిసుందరి, ఐ.రాంబాబు, సలాది ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ దంపతులతో మాట్లాడుతున్న కలెక్టర్ కె.మాధవీలత

వృద్ధ తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. తమ కుమారుడు ఇంటి నుంచి గెంటేశారని, తమనకు న్యాయం చేయాలంటూ రంగంపేట మండలం రంగంపేట గ్రామానికి చెందిన జుజ్జవరపు బంగారయ్య(84), భార్య జుజ్జవరపు లక్ష్మీకాంతం(76) బుధవారం కలెక్టర్‌ను కలిశారు. తమ కష్టార్జితంతో సంపాదించుకున్న ఇంటినీ స్వాధీనం చేసుకుని, నిలవ నిడలేకుండా చేశారని వారు కలెక్టర్ వద్ద వాపోయారు. తమని సంరక్షిస్తున్న చిన్న కుమార్తెను కూడా తమ కుమారుడు భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలియ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించిందన్నారు. ఈ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నిబంధనలు రూపొందించిందన్నారు. తల్లితండ్రులను పరిరక్షించడం వ్యక్తిగత బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు అధికారులన కలెక్టర్ ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఇఒ వాసుదేవరావు

ఇన్‌స్పైర్ ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గురువారం ప్రారంభమయ్యే జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డిఇఒ కె.వాసుదేవరావు తెలిపారు. బుధవారం లలితానగర్ సిజిటిఎమ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలోని 19 మండలాల నుంచి 88 ప్రాజెక్టులు ఈ ప్రదర్శనలో పాల్గొంటు న్నాయని తెలిపారు. దీని కోసం ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ప్రతి ప్రాజెక్టుకు ఒక విద్యార్థి, గైడ్ టీచర్‌కు అనుమతిస్తామన్నారు. రాష్ట్ర స్థాయికి 9 ప్రాజెక్టులు ఎంపిక అవుతాయన్నారు. ఈ సమావేశంలో రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యా శాఖాధికారి ఇవిబిఎస్.నారాయణ, సైన్స్ ఆఫీసర్ నెహ్రూ, అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్‌కుమార్, సిజిటిఎం పాఠశాల ప్రెసిడెంట్ రౌతుల సత్యనారాయణమూర్తి, సెక్రెటరీ, కరెస్పాండెంట్ చింతల కృష్ణాజీ, హెచ్ఎం ఎ.లిడియాగ్రేస్, కమిటీ సభ్యులు కోలా సత్యనారాయణ, చక్రధర రావు, పిఇటి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. స

అభినందన సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి తోట నరసింహం

దాసరి హయాంలో సొసైటీ ప్రగతి పథం
అభినందన సభలో మాజీ మంత్రి తోట నరసింహం

ప్రజాశక్తి-గోకవరం

దాసరి చిన్నబాబు హయాంలో గోకవరం సొసైటీని ప్రగతి పథంలో నడిపించాలని వైసిపి జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం అన్నారు. గోకవరం సొసైటీ చైర్మన్‌గా దాసరి చిన్న బాబు నియమితులైన సందర్భంగా బుధవారం స్థానిక సూర్య ఫంక్షన్ హాల్లో అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు తోట ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సుమారు 3,200 మంది సభ్యులు గల గోకవరం సొసైటీ రూ.10 కోట్ల టర్నోవర్ తో ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. చినబాబు బాధ్యతల సేకరించిన తర్వాత ఈ సొసైటీలో రైతులకు ఇచ్చే రుణాలు పెంచడంతో పాటు, రైతులు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు అన్ని రకాల సామాగ్రి అందుబాటులో వచ్చాయన్నారు. జిల్లాలోని సొసైటీలు అన్నింటిలో అగ్రగామిగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో తోట రాంజీ, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, జిల్లా సహకార శాఖ అధికారి ఎర్ర ఉమామహేశ్వరరావు, ఎంపిపి సుంకర శ్రీవల్లి, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, గుల్లా ఏడుకొండలు, వరసాల ప్రసాద్, కర్రీ సురారెడ్డి, మడికి మైనరబాబు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా సమగ్ర శిక్ష కార్యక్రమాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమగ్ర శిక్షా చేపడుతున్న విద్యాసంక్షేమ పథకాలను ప్రణాళికాబద్ధంగా చిత్తశుద్ధితో అమలు చేయాలని జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్ సుభాషిణి సిఎంఆర్‌టిలకు సూచించారు. బుధవారం ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్షా ఎఎంఒ డి.గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన సిఆర్ఎంటిల సమీక్షా సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తరగతి విద్యా బోధనా తీరును పరిశీలించడంలో, తరల్ కార్యక్రమాలు విజయవంతం చేయడంలోనూ సమైక్యంగా లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. సమగ్ర సమాచారం అందించడంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఎంఒ గౌరీశంకర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల నిర్వహణపై సమీక్షను నిర్వహించారు. కాంప్లెక్స్ వారీగా నివేదికను చదివి, ప్రగతికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. విద్యార్థుల సమగ్ర సమాచారం యుడైస్ నివేదిక తయారు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్ర శిక్ష ఎంఐఎస్ అండ్ ప్లానింగ్ కో-ఆర్డినేటర్ ఎం.నరసింహారెడ్డి, ఎపిఒ సత్తిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష సిఆర్ఎంటిల ఉద్యోగులందరికీ తరపున సంఘ అధ్యక్షుడు ఎం.రఘునాథ్, ఉపాధ్యక్షుడు టి.ప్రవీణ్, సిఆర్పిలుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎపిసి సుభాషిణిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

ఉద్యమ కార్యచరణలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికుల సమస్యల సాధన కోసం ఈనెల 27వరకూ వివిధ రూపాల్లో జరిగే ఉద్యమ కార్యాచరణలో భాగస్వాములు కావాలని ఎపి జెఎసి గోపాలపురం తాలూకా చైర్మన్ జోడాల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పింఛను తదితర సమస్యల పరిష్కారం కోసం ఈ ఉద్యోమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 27న జరిగే చలో విజయవాడను జయప్రదం చేయాలన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో కాపవరం, కాకరపర్రు, పెరవలి గ్రామాల్లో బుధవారం ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు శంకుస్థాపన చేశారు. కాపవరంలో బిసి కమ్యూనిటీ భవనం, ఎస్‌సి కాలనీలో ఎస్‌సి కమ్యూనిటీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కాకరపర్రు, పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజెన్లుగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టారన్నారు. డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ట్యాబులను అదించారన్నారు. నియోజవర్గంలో 1,824 ట్యాబులు మంజూరయ్యాన్నారు. నియోజకవర్గంలో విద్యారంగానికి సుమారు రూ.272.76 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.సీతారాం ప్రసాద్, సర్పంచ్‌లు గుబ్బల ఆదిలక్ష్మి శ్రీనివాస్ బంటుమిల్లి రత్నాజీ, వైసిపి మండల అధ్యక్షుడు వీరమల్లు సత్యనారాయణ, ఎంఇఒ బి.స్వరూప్, హెచ్ఎంలు ఎంవిఎస్.మూర్తి ఎమ్‌డివి.ప్రసాదరావు పిఇటిలు, పిఎంసి చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.



ట్యాబులను పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ నాయుడు

గ్రామ సింహాల స్వైర విహారం

- వాహనాల వెంట పరుగులు తీస్తున్న వైనం
- బాటసారులు, పశువులపై దాడులు

ప్రజాశక్తి - గోపాలపురం

గ్రామాల్లో గ్రామ సింహాలు గుంపులు స్వైర విహారం చేస్తున్నాయి. రాత్రి వేళల్లో ప్రయాణికులు, బాటసారులపై దాడులు చేస్తున్నాయి. బయటకు వెళ్లాలంటేనే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మండలంలో అన్ని గ్రామాలలో కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని స్థానికులు చెబుతున్నారు. గుంపులుగా ఏర్పడి రాత్రి పగలు అనే తేడా లేకుండా దాడులకు దిగుతున్నాయి. వాహనాల వెంబడి పరుగులు తీస్తున్నాయి. దీంతో వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నా ఘటనలో ఏదొక గ్రామంలో ఎక్కడోకక్కడ చోటు చేసుకుంటున్నాయి. పాఠశాలలకు ఇతర పనులకు వెళ్లే వారిపై కుక్కలు మూకుమ్మడిగా దాడులకు తెగబడుతున్నాయని భయాందోళన గురవుతున్నారు. కుక్కలు సంఖ్య అధికమైనప్పటికీ వాటికి నియంత్రణ చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారని తెలిపారు. ఇళ్లల్లో ఉన్న కోళ్లను సైతం ఎత్తుకుపోతున్నాయని వాపోతున్నారు. పశువుల దూడలు, మేకలు గొర్రెలు వంటి వాటిపై మూకుమ్మడి దాడి చేస్తున్నాయని తెలిపారు. అధికారులు స్పందించి కుక్కల బెదద నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గోపాలపురం మసీదు వెనుక వీధిలో కుక్కల గుంపు

పలుచోట్ల చిన్నారులకు సామూహిక అక్షాభ్యాసం

ప్రజాశక్తి - కడియం

కడియపులంక మునలమ్మ అమ్మవారి ఆలయంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రధాన అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చిన్నారుల, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నల్లజర్ల మండలం దూబచర్ల శ్రీసంఘమిత్ర విద్యాలయలో బుధవారం 20 మందికి సామూహిక అక్షరాభ్యాసం చేయించామని స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డ్ మెంబర్ తొమ్మండ్రు రమేష్ దంపతులు, రిటైర్డ్ ఎంఇఒ కోదండరాం, దూబచర్ల గ్రామ ఉప సర్పంచ్ కాసాని బాలగంగాధర్ పాల్గొన్నారు.

బాలోత్సవంలో నేతాజీ విద్యార్థుల ప్రతిభ

ఆలమూరు : రాజమహేంద్రవరంలో ఇటీవల జరిగిన 'గోదావరి బాలోత్సవం'లో చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. విజేతలను సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, కరస్పాండెంట్ ఎరుబండి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సత్యనారాయణ, వైసిపి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు మోటూరి సురేష్ అభినందించారు. బద్రిని కవితా రచనలో రెండవ స్థానం, శ్రావణి దిన పత్రికా పఠనంలో 3వ స్థానం, సతీష్ మట్టి బొమ్మలు చేయడంలో ప్రథమ స్థానం, ధనలక్ష్మి కథా రచనలో ప్రథమ స్థానంలో నిలిచారని కరస్పాండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిఫల్ సునంద, ఇన్చార్జి పద్మావతి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MUPPIDI THERESAMMA** (New Name), W/o. MUPPIDI SURYA RAO, Previously Called **MUPPIDI SAROJINI** (Old Name), Hindu, Female, aged 70 years, Resident of Door No. 13-12-105, Indira Nagar, Nidadavole, East Godavari District - 534 301, Andhra Pradesh. I have changed my name from **MUPPIDI SAROJINI** (Old Name) to **MUPPIDI THERESAMMA** (New Name). Hence after all my documents and correspondence will be continue with my new name **MUPPIDI THERESAMMA.**

పోస్టల్ పాస్‌బుక్ పోయినది

ది. 14-02-2024 ధర్మాడి వెర్రమ్మ, భర్త: మీరయ్య (లేటు), ముమ్మిడివరం మండలం, లంకా ఆఫ్ ఠానేలంక పంచాయతీ, కూనలంక గ్రామ వాసిని. మాది గోదావరి పరివాహక ప్రాంతం. ఇటీవల వచ్చిన వరదలకు మా ఇల్లు నీట మునిగిపోయింది. అందులో **ఎస్‌బి 3430048789** నెం. గల పోస్టల్ పాస్‌బుక్ పోయినది. దీనిపై పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసి ఉన్నాను. కావున నాకు సంబంధిత శాఖ వారు డూప్లికేట్ పాస్‌బుక్ ఇప్పించవలసిందిగా కోరుచున్నాను.

ధర్మాడి వెర్రమ్మ, భర్త: మీరయ్య (లేటు)
ముమ్మిడివరం మండలం
లంక ఆఫ్ ఠానేలంక, కూనలంక
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9603086880

సవరణ

నా PASSPORT లో నా తండ్రి పేరు **BIKKINA VEERA VENKATA SATYANARAYANA** బదులుగా **BIKKINA VENKATA SATYANARAYANA** గా తప్పు వచ్చినది. ఇకపై అన్ని లావాదేవీలలో **BIKKINA VEERA VENKATA SATYANARAYANA** గా ఈ సవరణ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియ జేయుచున్నాను.

నా PASSPORT వివరములు:
BIKKINA JAGADISH CHOWDARY
Passport No: K9236582
Fill No: VS05W1000925912
Issue Date: 04-01-2013
Visakhapatnam

BIKKINA JAGADISH CHOWDARY
Aadhar No: 2946 2133 0606
1-204, Main Road, Chodavaram - 533255
Ramachandrapuram Mandal
Dr. B.R.Ambedkar Konaseema Dist., A.P.
Cell: 9573826666

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 222/2019

బిట్వీన్:
యలక నూకరాజు ... వాది
అండ్:
పిళ్ళారిశెట్టి మధుబాబు ... ప్రతివాది
టు:
ప్రతివాది: Pillarisetty Madhu Babu, S/o Krishnarao, Hindu, aged about 50 years, business, residing at D.No.7-14-5/1, Manasa Ritz, Siddardha Nagar, Kakinada Urban, Kakinada- 533 003, East Godavari District.

దావాసమను

పై నెంబరు దావాను వాది రిజిష్టి క్రయ చీటి చేయు నిమిత్తం, పురోణి ఆధారంగా ప్రతివాది పై దాఖలు చేసియుంటిరి. కాగా పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు దావా సమను నిమిత్తం **తే:12-03-2024 దీకి** వాయిదా అయివున్నది. కావున మీరు సదరు తేదిన మీరు గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో **ఉదయం గం 10-30 ని॥లకు** హాజరై ఏమైనా అక్షేపణలు ఉన్నచో తెలయ పరచుకోవలెను లేనిచో మీ పరోక్షమందు తీర్మనించడం మగునని ఇందు మూలంగ తెలయపరచడమైనది.

లంక జగన్నాథం
అనకాపల్లి లంక పార్వతీశ్వర్
తే: 06-02-2024 అడ్వకేట్లు, అనకాపల్లి

పేరు సవరణలు

నా PASSPORT లో నా పేరు, నా భార్య, తల్లిదండ్రుల ఇంటి పేరు (SURNAMES) **NUNE** బదులుగా **NUNI** తప్పు వచ్చినది.

Name : **NUNE** Subbarao
Spouse : **NUNE** Satya Sunitha
Mother : **NUNE** Anantha Lakshmi
Father : **NUNE** Satyanarayana

ఇకనుండి పై విధముగా సవరించడం జరిగిందని ఈ ప్రకటన ద్వారా యవన్మందికి తెలియజేయుచున్నాను.

NUNE SUBBA RAO
Aadhar No: 6501 0962 2549
34-16-48/56, Vijayalaxmi Nagar
Mandapeta - 533308
Dr. B.R.Ambedkar Konaseema Dist.
Cell: 9989139999

మహారాజశ్రీ కాకినాడ 4వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S. 10/2019

Between:
దువ్వూరి వెంకట నాగ సూర్యకుమారి వగైరా -వాదులు
AND
The P and N Associates, rep. by its Managing Partner: పాతూరి సత్యనారాయణమూర్తి, వగైరా -ప్రతివాది
To:
6. పాతూరి తిరుపతిరావు, S/o. (late) సత్యనారాయణ మూర్తి, డో.నెం. 2-14-13/14, ఫ్లాట్ నెం. U/6, 5వ ఫ్లోర్, గీతాంజలి రెసిడెన్సీ, వెంకటనగర్, కాకినాడ.
7. బలుసు సూర్య అచ్యుతవాణి, W/o. సత్యం, D/o. (late) సత్యనారాయణమూర్తి, డో.నెం. 2-14-13/14, ఫ్లాట్ నెం. U/6, 5వ ఫ్లోర్, గీతాంజలి రెసిడెన్సీ, వెంకటనగర్, కాకినాడ. -ప్రతివాదులు

పై నెంబరు దావా వాదులు Specific Performance Registered Development Agreement dated 28-3-2009 ప్రకారం దావా దాఖలు చేసియున్నారు. మీకు ఎన్నిసార్లు కోర్టు నుండి సమన్లు పంపిన పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నారు. ఇందు విషయమై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో వాయిదా **తేది. 01-3-2024 ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఆక్షేపణలు మనవి చేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియగలరు.

డి.ఎల్.నరసింహరావు
ఎస్(డి) ఉమాదేవి, అడ్వకేట్స్
డోర్ నెం. 7-6-23/2, ప్రకాశం వీధి
రామారావుపేట, కాకినాడ
సెల్: 9948403332

నోటీసు
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No. 2 of 2017

Between:
Palatla Veera Kumar & another ...Plaintiffs
AND
Pillarisetti Ratnamala & 3 Others ...Defendants
To:
3rd Defendant: Pillarisetti Bharathi, D/o. Venkata Rangarao, aged 49 years, Employee, D.No. 22-66, Road No.2, Near National High School, R.K.Nagar, Malkajgiri, Medchal Malkajgiri District - 500047, Telangana. Medchal Malkajgiri PDJ Court Limits.
4th Defendant: Pillarisetti Nagarjuna, S/o. Venkata Rangarao, aged 51 years, Employee, D.No. 22-66, Road No.2, Near National High School, R.K.Nagar, Malkajgiri, Medchal Malkajgiri District - 500.

పై నెంబరు దావాలో మరియు ఇంజక్షన్ పిటిషన్ I.A. No. 13 of 2017 లలో మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు, నోటీసులు పంపినను మీకు అమలు కానందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం మీరు **ది. 26-2-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెను. లేని ఎడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్పు చెప్పబడును.

సారా రామచంద్రరావు
సారా మురళీ శ్రీనివాస్
న్యాయవాదులు, సారావారి వీధి, పెద్దాపురం
పెద్దాపురం సెల్: 9885071506
14-2-2024 8555003100

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, East Godavari Division
Tenders invited from contractors for NIT No. 183 to 193/2023-24, Dt: 13-02-2024 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 11 works Est. cost of Rs. 3.40 Lakhs to Rs. 16.00 Lakhs.
Last date for receipt of tender Dt: 22-02-2024 upto 4.00 PM
Note: For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457
Sd/- **B.RADHAKRISHNAIAH**
Executive Engineer, APEWIDC, Kakinada

SANDHYA INSTITUTE OF PHYSIOTHERAPY & REHABILITATION
A Unit of SIMS Group of Institutions, GUNTUR.
R.R.Road, KAKINADA-533001, Ph: 9581394444, 9703984444
ADMISSION NOTIFICATION (2023-24)

COURSE	ELIGIBILITY
MPT (Master of Physiotherapy)	B.P.T.
BPT (Bachelor of Physiotherapy)	Intermediate with Science Group